ChimataMusic.com

# నరవరా.. ఓ కురువరా..

**చిత్రం: నర్తనశాల (1963)**

**పాడినవారు:   S జానకి**

**గీతరచయిత: సముద్రాల రాఘవాచార్య**

**సంగీతం: సుసర్ల దక్షిణామూర్తి**

---

**పల్లవి:**

నరవరా.. ఆ అ ఆ..

నరవరా.. ఓ కురువరా..

నరవరా.. ఓ కురువరా..

వీరుల నీకు సరి, లేరని..

సరసులలో జాణవని..

విన్నారా? కన్నారా? విన్నారా, కన్నారా కనులారా!!

ఓ.. నరవరా.. ఓ కురువరా..

**చరణం 1:**

ఓ ఒ ఓ..

సురపతి నెదిరించి రణాన, పశుపతి మురిపించి బలాన..

సురపతి నెదిరించి రణాన, పశుపతి మురిపించి బలాన..

సాటిలేని వీరుండన్న, యశమును గన్న..

**సాటిలేని వీరుండన్న, యశమును గన్న..**

**అర్జున ఫల్గుణ పార్థ కీరిటి బిరుదుగొన్న విజయా!!**

**నరవరా.. ఓ కురువరా..**

## <u>చరణం 2:</u>

**ఓ ఒ ఓ..**

**నినుగని తల ఊచే ఉలూచి, కొనుమని చెయి చాచె సుభద్రా..**

**నినుగని తల ఊచే ఉలూచి, కొనుమని చెయి చాచె సుభద్రా..**

**నీదు వన్నె చిన్నె గన్న చెలువల మిన్న..**

**నీదు వన్నె చిన్నె గన్న చెలువల మిన్న..**

**అలరుల వెలుతుని ములుకుల గురియై వలపులమ్ముకొనురా!!**

**నరవరా.. ఓ కురువరా..**

**వీరుల నీకు సరి, లేరని..**

**సరసులలో జాణవని..**

**విన్నారా? కన్నారా? విన్నారా, కన్నారా కనులారా!!**

**ఓ.. నరవరా.. ఓ కురువరా!!**